# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 05 సెప్టెంబరు, 2024 | పేజీలు : 05


## అక్కెనపల్లి బాధితులను ఆదుకుంటాం



వివరాలు మెయిన్‌లో...



వివరాలు మెయిన్‌లో...

## వలస కుటుంబాలకు అండగా ఉంటాం

# జలాశయాలు ఫుల్

## సెల్ఫీల కోసం ప్రాణాల మీదకి తెచ్చుకోకండి :రాహుల్‌శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జిల్లాలోని జలాశయాలు నీటితో నిండి ఉన్నాయని, యువకులు సెల్ఫీలు, ఫోటోల కోసం వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోకూడదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయి నుండి ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. సహాయక చర్యలు, పునరావాస కేంద్రాలు ఏర్పాట్లలో అలసత్వం వహించొద్దని సూచించారు. ముంపు ప్రాంతాల ప్రజల రక్షణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.
అధికార యంత్రాంగం అన్ని సమయాలలోను అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు అత్యవసర సేవలకు కలెక్టరేట్ తో పాటు అన్ని మండలాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సేవలకు ప్రజలు కలెక్టరేట్ నందు 24 గంటలు పనిచేయు విధంగా ఏర్పాటు చేసిన 90306 32608, 18004251123 కంట్రోల్ రూము నంబర్లకు ఫోన్ చేయాలని అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు.
ప్రభుత్వ సిబ్బంది అత్యవసర సేవల్లో ఉన్నందున ఎలాంటి సెలవులు అనుమతించ బడవని తెలిపారు. ఎడతెరిపి లేని వర్షాల వల్ల జిల్లాలోని అన్ని చెరువులు, వాగులు ప్రమాదకరస్థాయిలో పొంగి పొర్లుతున్నాయని, చెరువులు, వాగులు చూసేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు. గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు చిన్నా, పెద్ద చెరువులు, వాగులు నిండుకుని ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని, పొంగి పొర్లుతున్న చెరువులు, వాగులు, వంకలు చూసేందుకు, సెల్ఫీలు, ఫోటోల కోసం ప్రజలు వస్తుంటారని, నీటి ప్రవాహం వల్ల ప్రమాదం పొంచి ఉందని, పడిపోయే అవకాశాలున్నాయని ఎవరూ వెళ్ళొద్దని ఆయన అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా వుండాలని అన్నారు.

## అనుమతి తప్పనిసరి



**ప్రజాపక్షం/రేగోడ్:** మంటపాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులుతీసుకోవాలనిఎస్ఐ పోచయ్య సూచించారు.బుధవారం పోలీసుస్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. అవకతవకలకు పాల్పడవద్దన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టొద్దన్నారు.

# ఇళ్లల్లోకి చేరిన నీరు..



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండలంలో కురిసిన భారీ వర్షానికి గ్రామాల్లోని చెరువులు,కుంటలు నీటితో నిండి పొంగి పొర్లుతున్నాయి.మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ వద్ద గల ఈదుల వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచి పోయాయి.అంతేకాకుండా మండ కేంద్రానికి వచ్చే ప్రయానికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

**చీలాపూర్‌లో వర్షానికి కూలిన ఇల్లు..**

వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు చీలాపూర్ గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ఇల్లు కూలి పోవడంతో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గ దామోదర్,పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ అధికారులతో కలిసి పరిశీలించి భాధితులకు పునరావాస కేంద్రాన్ని కేటాయించారు.



**గాగిళ్ళాపూర్‌లో ఇండ్లలోకి చేరిన వర్షపు నీరు..**

గాగిళ్ళా పూర్ గ్రామంలోని సమీప ఇండ్లలోకి వర్షపు నీరు వచ్చి చేరడంతో ఏఎంసి చైర్మెన్ పులి కృష్ణ స్థానిక నాయకులు,అధికారులతో కలిసి పర్యవేక్షించి నష్ట పోయిన వారికి ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.కృష్ణ,తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపిడివో ప్రవీణ్, ఆర్ఐ సతీష్, ఏఎస్ఐ శంకర్రావు, మాజీ ప్రజాప్రతినిధిలు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు లేక అవస్థలు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** తండాకు వెళ్లే మట్టిరోడ్డు కోతకు గురికావడంతో తండావాసులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు తండా వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. తండాకు చేరుకోవాలంటే మధ్యలో ఉన్న చెరువు కట్ట మత్తడిని దాటుకొని వెళ్లాల్సిందే. రోడ్డు ధ్వంసం కావడంతో పాల సేకరణ కోసం తండాకు వ్యాన్ రావడంలేదు. రోడ్డు నిర్మాణం రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తండావాసులు ప్రొ.జి.వీరన్న నాయక్, కొర్ర లక్ష్మణ్, నాయక్, కొర్ర సంపత్, కొర్ర తిరుపతి నాయక్, కొర్ర శ్రీనివాస్, గుగులోత్ బాలు నాయక్, కొర్ర పాపయ్య నాయక్ తదితరులు ఉన్నారు.



## 50వేలకు పైగా చెట్లు నేలమట్టం

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** మేడారం అడవుల్లో సుడిగాలి బీభత్సంసృష్టించింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో భారీ వృక్షాలు నేలమట్టమయ్యాయి. 200 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ అడవుల్లో పెద్దయెత్తున గాలిదుమారం, సుడిగాలలు బీభత్సం సృష్టించడంతో మహావృక్షాలు కింద కూలాయి. ఒకే చోట మూడు కిలోమీటర్ల విస్తీర్ణంలో 50వేలకు పైగా చెట్లు నేలమట్టమయ్యాయి. ఈ నెల 1న పరిశీలనకు వెళ్లిన అధికారులు సుడిగాలి బీభత్సానికి చెట్లు కూలడం చూసి స్థానికులు ఉలిక్కిపడ్డారు. టోర్నడోల కారణంగానే కూలి ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

# కూలిన ఇళ్లకు నష్టపరిహారం

ప్రజాపక్షం/రేగోడ్: వర్షానికి పాక్షికంగా కూలిన ఇండ్లకు నష్టపరిహారం మంజూరైందని తహసీల్దారు బాల లక్ష్మ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రేగోడ్‌మండలంలో13ఇండ్లు వర్షానికి పాక్షికంగా కూలాయని, అందులో 5ఇం డ్లకునష్టపరిహారం మంజూరు అయిందని, వాటిని లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. మరో రెండు రోజులు వర్షం కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# వరదనీరును అరికట్టాలి



ప్రజాపక్షం/నిజాంపేట: నిజాంపేట మండల పరిధిలోని గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామం ప్రధాన రహదారి వెంబడి వెళుతున్న వరద నీరు తమ పంట పొలాలు నష్టపోతున్నామని పంట పొలాలు నష్టపోకుండా వడ్ల బ్రహ్మచారి ఇంటి వెనక నుండి తన ఇంటికి ఎలాంటి ప్రమాదం జరగకుండా కాలువ నిర్మాణం చేపట్టాలని రైతులు అన్నారు. వారు మాట్లాడుతూ వర్షాకాలంలో గాని అకాల వర్షాలకు గాని గ్రామం నుంచి వచ్చే నీరు నేరుగా పంట పొలాలలో ప్రవహించడంతో దాదాపు 70 ఎకరాల పంట నష్టం జరుగుతుందని రైతులు వాపోయారు. పంట పొలాలు నష్టపోకుండా గ్రామ చివరన ఉన్న వడ్ల బ్రహ్మచారి ఇంటి వెనక నుండి సీసీలతో కాలువనిర్మాణం చేపడితే ఎవరికి ప్రమాదం జరగకుండా సులభతరం అవుతుందని వారన్నారు. బిజ్జా సంపత్, దాసు, కొమురయ్య, సిద్ధ రాములు, రామచంద్ర రెడ్డి, సుగుణమ్మ, చోటే మియా తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిన బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్

ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట్ మండల కేంద్రంలో గత ఐదు రోజులుగా మూగపోయిన బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ వల్ల ప్రజలు సెల్ ఫోన్లు పని చేయక వినియోగదారులు ఇబ్బందికి గురి అవుతున్నారు. అధికారులు స్పందించి తగిన



చర్యలు తీసుకోవలని వినియోగదారులు కోరు చున్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాపక్షం/రామాయంపేట: అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త అంతిమ యాత్రలో పాల్గొని బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పరామర్శించారు. మండలంలోని ఝాన్సీలింగాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ మానెగాళ్ల రామకిష్టయ్య కుమారుడు రాజు గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురై మంగళవారం మృత్యువాత పడ్డారు. విషయం తెలుసుకున్న పద్మాదేవేందర్‌రెడ్డి బుధవారం గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

# దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాపక్షం/పాపన్నపేట: వర్షాల వల్ల దెబ్బతిన్న అన్ని రకాల పంటలకు ప్రతి ఎకరానికి 25 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేక రాసినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్నటు వంటి రైతులందరికీ న్యాయం జరిగేలా సమగ్ర సర్వే నిర్వహించి పంట నష్ట పరిహారం అందేలా చూడాలని, గ్రామ, గ్రామాలలో సర్వే చేసి కొన్ని గ్రామాల్లో అసలు ఏమాత్రం కూడా పంటలు నష్టం జరగలేదని ఆ గ్రామాన్ని అసలు నష్టపరిహారం లిస్టులో చేర్చకపోవడం చాలా బాధాకరం ఆ విధంగా కాకుండా ప్రతి గ్రామంలో ఎకరాలు ఒక యూనిట్ గా తీసుకొని నిర్వహించి జిల్లా కలెక్టర్లను అదేవిధంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారు



లను డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఈ రెండు మూడు రోజుల్లో అతిగా భారీగా కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలలో ముఖ్యమైనటువంటిది వరి అదేవిధంగా వేరుశనగ, పత్తి వారికి నష్టం జరిగింది. సమగ్ర సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందించి తక్షణమే మీరందరు కూడా నష్టపరిహారం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టవలసిందిగా డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ వైఫల్యంపై మండిపాటు

ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామానికి చెందిన సుతారి కనకలక్ష్మి ఇటీవల డెంగీ జ్వరంతో మృతి చెందగా బుధవారం వారి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎంఎల్ఏ హరీశ్‌రావు పరామర్శించారు. హరీశ్‌రావు ఆమె మృతి వివరాలు తెల్సుకొని ఇద్దరు చిన్న పిల్లలను చూసి చలించిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ లోపం వల్లనే డెంగీ జ్వరాలు విజృంభిస్తున్నాయని,ఇది ప్రభుత్వం మొద్దు నిద్రకు నిదర్శనమని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ లోపంతో ప్రజలకు జ్వరాలు శాపంగా మారాయని, కనకలక్ష్మి డెంగీతో మృతి చెందిందని,ఆమె చికిత్సకు ఎకరం భూమి అమ్ముకొని 25లక్షలు ఖర్చు చేసినా కాపాడలేకపోయారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇద్దరు చిన్న పిల్లల జీవితాలను ఆగం చేసి,ప్రభుత్వం రోడ్డున పడేసిందని,ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి పారిశుధ్య నిర్వహ్హ చేపట్టాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. వారితో పాటు మారెడ్డి రవీందర్‌రెడ్డి,అంబటి శ్రీనివాస్ గౌడ్, బాస్కర్ గౌడ్,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

* సిద్దిపేట అర్బన్ మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గురువయ్య మరణించగా మాజీ మంత్రి ఎంఎల్ఏ హరీశ్



రావు వారి చిత్రపటానికి నివాళి అర్పించి, పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం సిద్దిపేట రూరల్ మండలం రావురూకుల గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు,తెలంగాణ ఉద్యమకారుడు జాన్‌వెస్లీ ఇటీవల గుండె పోటుతో మరణించగా వారి కుటుంబాన్ని బుధవారం మాజీ మంత్రి ఎంఎల్ఏ హరీశ్‌రావు పరామర్శించారు.

**ఎల్విప్రసాద్ కంటి ఆసుపత్రి సేవలు సద్వినియోగం చేసుకోవాలి..**

సిద్దిపేట అర్బన్ మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో సిద్దిపేట ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత క్యాంపును నిర్వహించగా ఆ క్యాంపును మాజీ మంత్రి ఎంఎల్ఏ హరీశ్‌రావు సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఎల్విప్రసాద్ కంటి ఆసుపత్రి సేవలు గ్రామంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుదాం

## ప్రభుత్వ పరంగా ఈకో వినాయక విగ్రహాలు పంపిణీ:కలెక్టర్ మనుచౌదరి

## వినాయక నిమజ్జనంలో భారీ బందోబస్తు : సిపి అనురాధ

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : ప్రశాంతమైన వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని..వినాయక మండపాలు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండ చర్యలు చేపట్టాలని సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి అన్నారు. బుధవారం వినాయకచవితి, మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా జిల్లా అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో సమన్వయ కమిటి సమావేశంలో సిపి అనురాధతో కలసి కలెక్టర్ మనుచౌదరి హాజరైనారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జన ప్రదేశాలను సంబధిత మండల స్థాయి అధికారులు కలసి సందర్శించి ఏవాంటి అవాంచనీయ సంఘటనలు జరుగుకుండ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వినాయక నిమజ్జనం వెళ్లె రూట్లో రోడ్డు చెడిపోతే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. వినాయక నిమజ్జనంలో విద్యుత్ సరఫరాలో ఏలాంటి ఇబ్బందులు రావద్దన్నారు. నిమజ్జన ప్రదేశాల్లో గత ఈతగాళ్లు, మున్సిపల్ వర్కర్స్, ఫైర్ సిబ్బంది, సరైన లైటింగ్, మైక్ సిస్టం,జ చుట్టు బారికేటింగ్‌తో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సంవత్సరం ప్రభుత్వం ఈకో వినాయక విగ్రహాలు అందచేయనున్నట్లు తెలిపారు. మహిళ గ్రూపులతో ఈ విగ్రహాలు ఇచ్చే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఐదు మున్సిపాల్టీలో వినాయక నిమజ్జనం సందర్భంగా అవసరమగు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్డీఓ స్థాయిలో వివిధ అధికారులతో కలసి శాంతికమిటీ సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. వినాయక చెరువుల వద్ద సిసి కెమెరాలు



ఏర్పాటు చేసుకోవాలన్నారు. సిద్దిపేట సిపి అనురాధ మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలో 2730 మండపాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏలాంటి శాంతిభద్రతల సమస్యలు లేకుండ అన్ని డిపార్ట్‌మెంట్ అధికారులు సిబ్బంది, సమన్వయంతో విధులునిర్వహించాలన్నారు. మండపాల వద్ద ముఖ్యమైన శాఖల అధికారుల ఫోన్ నెంబర్లు , ఆర్గనైజర్లు ఫ్లెక్సీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. వినాయక నిమజ్జన ప్రదేశాల్లో ఎగ్జిట్, ఎంట్రీ పాయింట్ సపరేట్‌గా ఉండేటట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద మున్సిపల్ సిబ్బంది శానిటైజ్ చేయాలన్నారు. వినాయక మండపాల వద్ద ఏలాంటి అవాంచనీయ సఘటనలు జరుగకుండ పటిష్టమైన బందోబస్తును ఏర్పటు చేయనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్,ఆర్డీఓలు సదానందం, బన్సిలాల్, రాంమూర్తి, డిపిఓ దేవకిదేవి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస మూర్తి, డిఆర్‌డిఒ జయదేవ్, మత్స్యశాఖ అధికారి సురేష్ , నీటిపారుదల శాఖ రమేశ్, ఫైర్ డిపార్ట్‌మెంట్ పరమేశ్వర్, విద్యుత్ డిఈ చంద్రమోహన్ , సిద్దిపేట, చేర్యాల, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా బాధ్యతలు స్వీకరణ



ప్రజాపక్షం/గజ్వేల్: గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గా సర్దార్ ఖాన్ తోపాటు పలువురు పాలకమండలి సభ్యులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాదాసీదాగా బాధ్యతలు స్వీకరించినట్లు చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకోగా, త్వరలోనే పెద్ద ఎత్తున ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని చెప్పారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ గజ్వేల్ మార్కెట్ ను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లక్ష్యంగా కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. కాగా తమ నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి లకు రుణపడి ఉండడంతో పాటు వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని వివరించారు. వైస్‌చైర్మన్ సర్దార్ ఖాన్ డైరెక్టర్లు గా ఉప్పల శ్రీనివాస్ గుప్త, సముద్రాల హరినాథ్ గుప్త, మహంకాళి శ్రీనివాస్ గుప్త, శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ వహీద్, నర్సింహారెడ్డి, యాదయ్య, నల్ల భానుప్రియ, రామాగౌడ్, నర్సింలు గౌడ్, వెంకటస్వామిలు డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. కాగా మార్కెట్ కమిటీ సెక్రటరీ జాన్ వెస్లీ పాలకమండలిచే ప్రమాణ స్వీకారం చేయించారు.

# చెక్కులు పంపిణీ

ప్రజాపక్షం/గజ్వేల్: పేదల పెళ్ళికి కొండంత భరోసాగా నిలిచిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని అర్హులైన కుటుంబాలకు వర్తింపజేసి వెంటనే చెక్కులు అందజేయాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత సంవత్సరకాలంలో పెళ్లిళ్లు చేసుకొని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. పేద ప్రజలు తమ బిడ్డల పెళ్లిళ్లు చేయడానికి పడే కష్టాలను కళ్ళారా చూసిన కెసిఆర్ ఈ పథకానికి రూపకల్పన చేసి అమలు చేయగా, లక్షలాది కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై తొమ్మిది నెలలు కావస్తున్నా ఒక్క దఫా కూడా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయలేదని స్పష్టం చేశారు. పేద కుటుంబాలకు రూ లక్ష ప్రభుత్వ సహాయం ఎంతో పెద్దదని, దీనిని దృష్టిలో పెట్టుకుని వెంటనే చెక్కుల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో వందలాదిమంది లబ్ధిదారులు చెక్కులకోసం ఎదురుచూస్తుండగా, వెంటనే ఎస్సీ, బీసీ, మైనారిటీ శాఖల ద్వారా నిధులు సమీకరించుకొని చెక్కులు ఇవ్వాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# మట్టివిగ్రహాల తయారీపై పోటీలు

ప్రజాపక్షం/గజ్వేల్: స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పర్యావరణహిత వినాయక విగ్రహాల తయారీపై కళాశాల వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ అద్భుతమైన వినాయక విగ్రహాలు తయారు చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ కమలా క్రిస్టినా మాట్లాడుతూ మట్టి వినాయకుల విశిష్టతను విద్యార్థులకు వివరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాల తయారీ ఎంతో అవసరమని, ఈ కార్యక్రమాన్ని చేపట్టిన విద్యార్థులను ఆమె ప్రశంసించారు. ఉత్తమ విగ్రహాలను ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేశారు. వృక్ష శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ సునీత, వీరయ్యపాల్గొన్నారు.

# మట్టి వినాయకులే శ్రేయస్కరం

ప్రజాపక్షం/గజ్వేల్: పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను వినియోగించి కాలుష్యాన్ని నివారిద్దామని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించిఆయన మాట్లాడారు. కాలుష్యం పట్ల ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని ఆకాంక్షించారు.

## దేవరాజుని కలిసిన పీసా కోఆర్డినేటర్

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో నూతనంగా బుధవారం బాధ్యతలు చేపట్టిన జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవరాజును జిల్లా పీసా కోఆర్డినేటర్ కొమురంప్రభాకర్, జిల్లాలోని తొమ్మిది మండలాల పీసా మండలాధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా ములుగు జిల్లా మొత్తం గిరిజన ఆదివాసి జిల్లా కాబట్టి పీసా చట్టంను బలోపేతం చేయాలని, అన్ని గ్రామ పంచాయతీలలో పీసా గ్రామసభల బలోపేతానికి కృషి చేయాలని పీసా గ్రామసభల ద్వారానే గ్రామంలో అన్ని ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలని కోరారు. అంతేకాకుండా పీసా గ్రామసభలను మీ ద్వారానే షెడ్యూల్ చేసి గ్రామసభలు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. అంతేకాకుండా పీసా కోఆర్డినేటర్‌లకు, పీసా మొబిలైజర్లకు వేతనాలను సరైన సమయంలో ఇచ్చి మాతో పని చేయించుకునే విధంగా కృషి చేయాలని కోరారు. మా సేవలను వినియోగించుకొని మన జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు మా వంతు కృషి ఎప్పుడు ఉంటుందని జిల్లా పంచాయతీ అధికారికి జిల్లా పీసా కమిటీ కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పీసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, పీసా జిల్లా అధ్యక్షులు దబ్బల ముత్యాలరావు, అడ్వకేట్ సాయిబాబా, 9 మండలాల అధ్యక్షులు చింత కృష్ణ, వజ్జ రాజు, నవీన్, ఇర్ప రాజు, విజయ్, నారాయణ, సర్వేశ్వరరావు, నరసింహారావు, పాయం రమేష్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోండి

**ప్రజాపక్షం/ములుగుప్రతినిధి:** వర్షాలతో నష్టపోయిన రైతులు, ప్రజలను గుర్తించి ప్రభుత్వం తగిన సహాయం అందించి ఆదుకోవాలని సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పొడైపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మండలాల ప్రజలు రాజధానికి పనులపై వెళ్ళాలంటే ఇబ్బందులు పడుతున్నారు. తాడ్వాయి మేడారం మధ్యలో సుమారు మూడు కిలోమీటర్ల మేర రహదారికి ఇరువైపులా చెట్లు విరిగిపడడం వలన 36 గంటల పాటు రాత్రి పూట నరకయాతన అనుభవించారు. 3 రాష్ట్రాల ప్రజలు అన్నపానీయాలు దొరకక చాలా ఇబ్బందులు పడడం జరిగింది. గోదావరి నది పెరగడంతో వాజేడు, వెంకటాపురం మండలాల రైతులు వేసిన పంటలు నీట మునిగి నది పల్లపు ప్రాంతాల్లో వేసిన వరి నాట్లు నీట మునుగుతున్నవి.ఇప్పటికే మూడు రాష్ట్రాల ప్రజలకు రాకపోకలు బంద్ అయ్యాయి. భారీ వర్షాల వలన మిర్చి నారుమళ్ల దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఇకనైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని లేకుంటేఉద్యమిస్తామనిహెచ్చరించారు.

## అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మరో రెండు రోజుల పాటు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసిందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ములుగు సబ్ డివిజన్ డిఎస్‌పి రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని అత్యవసరమైతే తప్పా ఇంటి నుండి బయటకు రావద్దని ఎట్టి పరిస్థితుల్లో వాగులలో, రిజర్వాయర్లలో చేపల వేటకు వెళ్ళకూడదని వాగులు దాటు ప్రయత్నం అసలు చేయకూడదని ఆకస్మికంగా వరద పెరిగే అవకాశాలు ఉన్నాయని భారీ వర్ష సూచన కారణంగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున పశువుల కాపరులు అడవులలోకి వెళ్ళకూడదని సూచించారు.

# లింగోజీ సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/శివ్వంపేట:** విద్యను అందించే పవిత్ర స్థానం గురువుకే దక్కిందని లయన్స్ క్లబ్ అఫ్ బాలానగర్ ఇలైట్ 320బి జిల్లా గవర్నర్ టి.రాజేంద్ర ప్రసాద్, ఎంఈవో బుచ్చానాయక్ అన్నారు. శివ్వంపేట మండలం దొంతి గ్రామంలో లయన్స్ క్లబ్ బాలానగర్ ఎలైట్ 320బి ఆధ్వర్యంలో విశ్రాంత ప్రాధానోపాధ్యాయుడు విశ్వనాథ్ లింగోజి స్మారక విద్యా, సేవా పురస్కారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన కుమారులు బాలానగర్ ఇలైట్ జోన్ చైర్పర్సన్ వి. సుబ్రహ్మణ్యం, డాక్టర్ చంద్రశేఖర్ శివ్వంపేట మండలం దొంతి గ్రామం ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. లింగోజి సహోద్యోగులకు, ఉపాధ్యాయులకు, సామాజిక సేవా కార్యకర్తలకు జ్ఞాపికలను అందించి శాలువాతో సన్మానించారు. విద్యాభివృద్ధికి అందరి సహకారం కావాలన్నారు.ఉపాధ్యాయుడిగా లింగోజి చేసిన సేవలను, ఎంతో మందిని తీర్చి దిద్దారని పలువురు ప్రముఖులు అభినందించారు. దొంతి గ్రామానికి చెందిన చిగుళ్లపల్లి కృష్ణ చిగుళ్లపల్లి కుటుంబం పేరున ఉన్నత పాఠశాలకు భవన నిర్మాణం కోసం స్వంత డబ్బు రూ.11లక్షలు విరాళం ప్రకటించారు. లైన్స్ క్లబ్ జిల్లా కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, జోన్ చైర్పర్సన్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ చంద్రశేఖర్, దీపారాణి, సులేఖ, అధ్యక్షుడు దేవరాజ్, పాండురంగం, వాసు శంకర్, గోపీనాథ్, కిషోర్, ఆనంద్ బాబు, శ్రీనివాస్, డాక్టర్ టి సంజయ్ కుమార్ రెడ్డి, సాన్నినోవా ఎండి తాటి శ్రీనివాస్, కృషి విజ్ఞాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మన్ లక్ష్మీకాంతరావు, పిట్ల సత్యానారాయణ, యాదగిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలకు ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డికి వినతి



**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితో రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు పలు డిమాండ్‌లతో పాటు ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు దాన అనిల్ కుమార్ కు ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీదర్ మహేంద్ర ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా శ్రీదర్ మహేంద్ర మాట్లాడుతూ సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి భోదన ఆసుపత్రిగా మారడం వల్ల ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరిగిందని దాని వల్ల ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు , మందుల కొరత లేకుండా చూడాలని దివ్యాంగులకు ,వృద్ధులకు ప్రత్యేక ఓపి కౌంటర్‌లు ఏర్పాటు చేయాలని గర్భిణీ లకు ప్రసుతి ఇతర రోగులకు మెరుగైన శస్త్ర చికిత్స విదానాన్ని అమలు చేయాలని రోగులకు మెనూ ప్రకారం అల్పాహారం , ఆహారం , శుద్ది చేసిన త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ అంబెలెన్సులు రోగులకు అందుబాటులో ఉంచి ప్రైవేట్ అంబులెన్సు ల దోపిడిని ఆసుపత్రి ప్రాంగణంలో నివారించాలని అత్యవసర సేవల విభాగం లో బెడ్ల సంఖ్య పెంచి రోగులకు మెరుగైన చికిత్స అందించాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ సహ కార్యదర్శి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు సాయి వరాల రాజు మార్కుంది తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడే.. మహా వినాయకుడు

### మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ఆకర్షణ కన్నా.. అధ్యాత్మికత ముఖ్యమని.. మట్టి వినాయకుడే..మహా వినాయకుడని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. ప్రకృతిని ప్రేమిద్దాం.. మట్టి వినాయకులను పూజిద్దామన్నారు. మానవ సేవయే మాధవ సేవ ఆపదలో ఉన్న వారికి సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్లేనని హరీష్ రావు అన్నారు. బుధవారం సిద్దిపేట గాంధీ చౌక్‌లో అమర్‌నాథ్ అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా. హాజరై మాట్లాడారు. అమర్‌నాథ్ సేవా సమితి సేవలు దేశ వ్యాప్తంగా వెళ్లాయని, వారిని మనస్ఫూర్తిగా అభినందిసుతన్నట్లు తెలిపారు. గత 13 ఏండ్లుగా మంచుకొండల్లో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు నిలయం సిద్దిపేట అన్నారు. ఇప్పుడు ప్రకృతి పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రకృతిని కాపాడాలని సకల కార్యాలకు విఘ్నేశ్వరున్ని మొదటగా పూజిద్దామన్నారు. ప్రకృతి విలయం..ఆకాల వర్షాలతో ఖమ్మం, మహబూబాబాద్‌లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అన్ని రకాల వస్తువులు పూర్తిగా ధ్వంసమైనాయన్నారు. సిద్దిపేట నుండి వరదబాధితులను ఆదుకునేందుకు చాల మంది ముందుకు వచ్చినట్లు తెలిపారు. సిద్దిపేట నుండి ఆరు లారీల్లో నిత్యవసర వస్తులు, ఇతర సామాగ్రీని పంపిస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్న ఆదుకునేందుకు ప్రజలు ఇంకా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**విరాళం ఇవ్వాలని ఆదేశం**

ఖమ్మం వరద బాధితుల కోసం బిఆర్‌ఎస్ పార్టీ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, ఎంపిలు ఒక నెల వేతనం ఇవ్వాలని పార్టీ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ సూచించినట్లు హరీష్‌రావు తెలిపారు. ఖమ్మం వరద బాధితులకు కట్టు బట్టలు తప్పా ఏమి మిగలలేదన్నారు. సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్లు సైతం ఒక నెల వేతనం విరాళంగా ప్రకటించినట్లు తెలిపారు. సిద్దిపేట అమర్‌నాథ్ సేవాసమితి, కేదారినాథ్ సేవసమితి, ఐఎంఎ వైద్యులు తమ వంత సహకారం అందిస్తామని ముందుకు వచ్చినట్లు తెలిపారు. సిద్దిపేట ఐఎంఎ పక్షాన లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించారు. అనంతరం మట్టి గణపతి వినాయకులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, అమర్ నాథ్‌అన్నదానసేవసమితి అధ్యక్షుడు కొర్తివాడ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కైలాసం, గౌరవ అధ్యక్షులు ఉప్పల భూపతి, కోశాధికారి తిప్పర్తి మధు, రమేష్, గ్యాదరి పరమేశ్వర్, చిన్న వెంకటేశ్వర్‌రావు, మోహన్‌లాల్, తమ్మిశెట్టి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

**ఊపిరి ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తా**

నా ఊపిరి ఉన్నంత వరకు సిద్దిపేట ప్రజలకు సేవ చేస్తానని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట అభివృద్ధిని ఓర్వలేకనే అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విమర్శించారు. 150 కోట్ల వెటర్నరీ కళాశాల గద్దలా ముఖ్యమంత్రి కొడంగల్‌కు తన్నుకపోయారన్నారు. తీసుకపోయిన వెటర్నరీ కళాశాల సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు తీసుకరావాలన్నారు. అసెంబ్లీలో కొట్లాడి సిద్దిపేట అభివృద్ధిని కొనసాగిస్తామన్నారు. బుధవారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో 190 లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సిఎం రేవంత్‌కు వ్యంగ్యం తప్పా ..పరిపాలన వ్యవహారం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై దాదులు, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి పాలన ఆగం చేస్తుందన్నారు. ఆపదలో పార్టీ పక్షాన ఆదుకునేందుకు పోతే కాంగ్రెస్ నాయకులు ఎంఎల్‌ఎలపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. రైతు రుణమాఫీ సగం చేసి చేతులు ముదుచుకున్నట్లు తెలిపారు. వర్షాకాలం పూర్తయిన రైతులకు రైతు బంధు పడలేదన్నారు. గత బిఆర్ ఎస్ హయాంలో సిద్దిపేట నియోజక వర్గం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచిందన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, వైస్ చైర్మన్ కనకరాజు, నాయకులు పాల సాయిరాం,అత్తర్‌పటేల్, బాలకృష్ణ,మోయిజ్, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## దామోదర రాజనరసింహ్మాతో భేటీ



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** గజ్వేల్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా నియమితులైన వంటేరు నరేందర్‌రెడ్డి మంత్రి దామోదరరాజనరసింహను కలిశారు. బుధవారం గజ్వేల్ మాజీ ఎంఎల్‌ఎ తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో పాలక వర్గం సభ్యులతో హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కలిసి తన ఎన్నికకు సహకరించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జగదేవ్‌పూర్ మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, నాయకులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాల్లో పోషణమాసం ఉత్సవాలు

**ప్రజాపక్షం/రామాయంపేట:**రామాయంపేట ఐసిడిఎస్ పరిధిలోని 12వ అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణమాసం ఉత్సవాలు బుదవారం ఘనంగా జరిగాయి. సూపర్‌వైజర్ సృజన ఆధ్వర్యంలో విహెచ్‌ఎస్‌ఎన్‌డి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీ స్త్రీలు, తల్లుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సూపర్‌వైజర్ మాట్లాడుతూ చిన్నారులకు, బాలింతలకు ప్రతిరోజు పోషక పదార్థాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మదునాల భాగ్యలక్ష్మీతో పాటు బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి లోగల సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో స్పాట్ కౌన్సిలింగ్ కొరకు ఈనెల 5,6 తేదీలలో జరుగుతుందని,ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వి సునిత తెలిపారు. ప్రతి కోర్సులో 40 సీట్లు ఉన్నాయని,40 సీట్లలో30సీట్లు ఎస్సి వర్గానికి,10సీట్లు ఇతర వర్గాలకు కేటాయించబడినవని తెలిపారు. కోర్సు వివరాలు బిఎ హెచ్ఇపి,బికాం సిఎ,బిఎస్‌సి ఎంబిజడ్‌సి,బిజడ్‌సి,ఎంఎస్‌సిఎస్ కోర్సులలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సునీత తెలిపారు.

## సేవా కార్యక్రమాలు చేద్దాం

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** స్వార్థరాజకీయాలు విడిచి సేవ కార్యక్రమాలు చేద్దామని మాజీ ఎంఎల్‌ఎ మైనంపల్లి హన్మంత్ రావు అన్నారు. గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నంగునూర్ మండలం అక్కెనపల్లి మధిర గ్రామం అరెపల్లిలో 28 బడుగ జంగాల కుటుంబాల గుడిసెల్లోకి నీరు చేరింది. దీంతో వారిని తాత్కాలికంగా రైతువేదికలో షెల్టర్ ఏర్పాటు చేశారు. ఈవిషయాన్ని తెలుసుకున్న మాజీ ఎంఎల్‌ఎ మైనంపల్లి హన్మంత్‌రావు 28 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు బియ్యం. సరుకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. హైడ్రా పేరిట ఆక్రమంగా చెరువులు, కుంటలను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు కూల్చివేస్తున్నట్లు తెలిపారు. పేదలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు సేవా భావాన్ని కలిగి ఉండాలన్నారు. పార్టీలకు అతీతంగా బాధితులకు సహాయం అందించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి, నియోజక వర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ, నాయకులు దేవులపల్లి యాదగిరి, గంప మహేందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించాలి

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** గణేష్ మండపాలు నిబంధనలు పాటించాలని ఆత్మకూరు ఇన్ స్పెక్టర్ రావుల్లి సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం రోజున ఆత్మకూరులో ప్రజాపక్షం ప్రతినిధి గణేష్ నవ రాత్రుల గురించి వివరాలు అడగగా ఇన్ స్పెక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ఏర్పాటు కోసం పోలీస్ అనుమతి ఆన్‌లైన్‌లో చేసుకోవాలని తెలిపారు. ఇరుకైన వీధుల్లో రోడ్ల పైన ప్రజలు నడిచే దారులలో వినాయక విగ్రహాలు ప్రతిష్టించకూడదని తెలిపారు. మంటపాల వద్ద ప్రతిరోజు వాలంటీర్ల పర్యవేక్షణలో ఉండాలని సూచించారు.

## చిన్నారులకు పోషకాహారం అందించాలి

ప్రజాపక్షం/దేవరుప్పుల: చిన్నారులకు పోషకాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి అన్నారు. పోషణమాసం సందర్భంగా ఆర్‌బీఎస్‌కే టీమ్ ఆధ్వర్యంలో బుధవారం దేవరుప్పుల 5 అంగన్వాడి సెంటర్లను సందర్శించి పిల్లలను చెక్‌చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు పిల్లల బరువులు, ఎత్తులు తీసి వారి పోషణ స్థితిని తల్లులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలామృతం, గుడ్లను 6 నెలల నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే డా. రజనీకాంత్, ఏఎన్‌ఎం దేవేంద్ర, అంగన్వాడి టీచర్స్ భాగ్యమ్మ, సులోచన, శోభ, తల్లులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



ప్రజాపక్షం/జఫర్‌గడ్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను జిల్లా ప్రజలలోకి తీసుకెళ్లాని మాజీ ఎంపీటీసీ ఎద్ల వెంకటస్వామి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 14వ తేదీ నుండి మొదలైన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా మండలంలోని కూనూరు,రఘునాథపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఓటింగ్‌ను యువతతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు కాంగ్రెస్‌పార్టీ జాఫర్‌గడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా తాటికాయల రాజేందర్‌ను అదేవిధంగా మండలానికి చెందిన మొగిలిపాక ఉదయ్ కిరణ్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఈ ఇద్దరికి మండల వ్యాప్తంగా 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల యువతీ, యువకులు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇల్లందుల మొగిలి, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు ఎద్ల సందీప్, గ్రామశాఖ అధ్యక్షులు మర్రి సుధీర్, చాట్ల అశోక్, లెక్కల రాజు, మేటచిరంజీవి,కడియంయువసేనసోషల్ మీడియా ఇంచార్జి ఎద్ల అనిల్, మాజీ వార్డు మెంబర్ ఎద్ల శేఖర్, ఎద్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు

ప్రజాపక్షం/జనగామ టౌన్: స్థానిక ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024/25 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ నర్సయ్యతెలిపారు. సంబంధిత సబ్జెక్ట్‌లో 55శాతం మార్కులుండాలని,ఎస్సీ,ఎస్టీఅభ్యర్థులకు 50 శాతంమార్కులుండాలని, ఈనెల 11వ తేదీన ఉదయం 11గంటలకు కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూలోపాల్గొనాలని, ఇంగ్లీష్2, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్1,ఫిజిక్స్1పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.

## ఎంపిక శిబిరాల వాయిదా

ప్రజాపక్షం/జనగామటౌన్:మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ, అలింకో, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల కొరకు సెప్టెంబర్ 5న రైతు వేదిక, స్టేషన్‌ఘనపూర్,సెప్టెంబర్6న రూమ్‌నెంబర్ 6లో దివ్యాంగ గల సహాయ ఉపకరణాల లబ్ధిదారుల ఎంపిక, నమోదు శిబిరం ఏర్పాటుచేశామన్నారు.

# బాధితులకు ఆర్థిక సహాయం అందజేత



ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) : మండలం లో తెలంగాణా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు, సంక్షేమశాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు డా॥ దనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులుపైడాకుల అశోక్ సూచనల మేరకు బుధవారం వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ఇటీవలకాలంలో ఎడతెరపులేని వర్షాల కారణంగా చితుబొత్తుల స్వరూప ఇల్లు కూలిపోవడం జరిగింది. విషయం తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కడికి చేరుకుని, వారిని పరామర్శించి అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని కాంగ్రెస్ సంక్షేమ పథకాలు తప్పకుండా లబ్ది కల్పిస్తామని హామీ ఇచ్చారు. వారి కుటుంబాలకు 5000 రూపాయలు ఆర్థికసాయం అందజేసినారు. అలాగే ఈమధ్య ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో కాలువిరిగి గాయాలపాలైన కాంగ్రెస్ నాయకులుకూన శ్రీధర్ ని కూడా పరామర్శించి, అతని బాగోగులు అడిగి తెలుసుకుని వారికి కూడా 2000 రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, వెంకటాపూర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, నర్సాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులుముడిగడుపుల సాంబయ్య, బొచ్చు సమ్మయ్య, శంకర్, చిగురు రంగా రావు, కుమారస్వామి, సందీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/మంగపేట : ఛత్తీస్గఢ్ రాష్ట్రం లో వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు మరియు వరదలు సంభవించటం వల్ల గోదావరి పరివాహక ప్రాంతంలో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉంది. బుధవారం రాత్రి సమయంలో గోదావరి కి వరద పెరుగుతుంది కాబట్టి గోదావరి అనుకోని ఉన్న గ్రామాలు ముంపుకు గురువుతాయి. ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని మంగపేట పోలీస్ వారు విజ్ఞప్తి చేస్తున్నాం. ఇటీవలి వాతావరణ సూచనల దృష్ట్యా, రాబోయే 48 గంటల్లో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అనవసర ప్రయాణాన్ని నివారించండి ముఖ్యంగా వరదలకు గురయ్యే ప్రాంతాలలో ఇంటి లోపల మీ విలువైన వస్తువులను జాగ్రత్తగా ప్యాక్ చేసుకొని దగ్గర లో గల పునరావాస కేంద్రాలకు వెళ్ళాలని స్థానిక వార్తా ఛానెల్‌లు, అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్‌లు మరియు వాతావరణ యాప్‌ల వంటి విశ్వసనీయ మూలాల ద్వారా తాజా వాతావరణ నివేదికలు, వరద హెచ్చరికలతో అప్‌డేట్‌గా ఉండలని ఏదైనా అత్యవసర పరిస్థితి అనిపిస్తే వెంటనే అధికారులకు నివేదించండి వరదలు ఉన్న రోడ్లు లేదా తక్కువ స్థాయి వంతెనలను దాటడానికి ప్రయత్నించవద్దు. వరదనీటి లోతు మరియు వేగం మోసపూరితంగా మరియు ప్రమాదకరంగా ఉండవచ్చు మంగపేట పోలీసులు స్థానిక అధికారులు, అత్యవసర సేవలతో కలిసి పరిస్థితిని పర్యవేక్షించడానికి, సకాలంలో సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాం. భద్రత మరియు శ్రేయస్సును నిర్ధారించడంలో మీ సహకారం మరియు అప్రమత్తత చాలా కీలకం ఏదైనా అత్యవసర పరిస్థితుల కోసం, దయచేసి స్థానిక పోలీసు స్టేషన్‌ను సంప్రదించండి లేదా ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ నంబర్ 100కి డయల్ చేయండి సురక్షితంగా, అప్రమత్తంగా ఉండండి అని ఎస్ ఐ టీవీఆర్ సూరి ప్రజలకు సూచనలు తెలియజేసారు.

# టిపిటిఎఫ్ మండల కమిటీ ఎన్నికలు

ప్రజాపక్షం/మంగపేట: తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ మంగపేట నూతన మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా లావుడియా రమేష్, అజ్మీర రఘును నియమించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు ఒక ప్రకటనలో తెలియజేసారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో పాల్గొన్న అయన మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండలంలో సంఘం బలోపేతానికి కృషి చెయ్యాలి అన్నారు. అదే విధంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ విద్యారంగఅభివృద్ధికి పాటు పడాలి అన్నారు. రాష్ట్ర కమిటీ విధించిన గడువులోపల సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చెయ్యాలి అన్నారు. సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయుల సమస్యలపట్ల స్పందించాలన్నారు.ఉపాధ్యాయులసమస్యలతో పాటు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కూడ కృషి చెయ్యాలి అన్నారు.నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లావుడ్యా రమేష్, అజ్మీర రఘు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు హట్కార్ సమ్మయ్యకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. జిల్లా కమిటీ సహకారంతో మండలంలోసంఘంబలోపేతానికికృషిచేస్తామని అన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఓదార్పు

ప్రజాపక్షం/రేగొండ : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండల కార్యదర్శి పెంట రవి తండ్రి కొమరయ్య కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. మండలానికి చెందిన ప్రెస్ క్లబ్ బృందం పరామర్శించారు. మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యదర్శి పెంట రవి తండ్రి కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మండల ప్రెస్ క్లబ్ కోశాధికారి రహీం పాషా, ఉపాధ్యక్షులు బండి కమలాకర్, సంయుక్త కార్యదర్శి అంబాల రవీందర్, సీనియర్ రిపోర్టర్ కటకం రాజులు కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించారు. కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెప్పారు. అన్ని విధాల సహకరిస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నారపు రాజేందర్ తదితరులు ఉన్నారు.

## ప్రణాళిక శాఖకు వన్నెతెచ్చారు

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: ప్రణాళిక శాఖకు వన్నె తెచ్చిన వ్యక్తి కొంగర శామ్యూల్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఉప సంచాలకులుగా పదోన్నతి పొంది యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీపై వెళ్లిన కొంగర శామ్యూల్ ఆత్మీయ అభినందన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తనకు అప్పగించిన విధులు నిర్వహణలో అంకితభావం ప్రదర్శించారని అన్నారు. ఉద్యోగికి పదోన్నతులు, బదిలీలు సర్వ సాధారణమని వెళ్లిన చోట కూడా మన్ననలు పొందాలని సూచించారు. అనంతరం మెమెంటోలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. అందరితో స్నేహపూర్వకంగా ఉండేవారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ముడిపడి ఉన్న పదవి సిపిఒ పదవి అని, అంకెలతో కూడుకున్న విధులని, చాలా అప్రమత్తంగా ఉండేవారని తెలిపారు. శామ్యూల్ మాట్లాడుతూ, విధుల నిర్వహణలో ఉద్యోగికి తగ్గింపు, సిబ్బందితో భేషజాలకు వెళ్లకుండా కలుపుకుని పోయే నేర్పు, సహనం, విశదీకరించే స్థాయి ఉండాలన్నారు. స్థానిక సంస్థ లు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, టీజీవో కార్యదర్శి సంజీవరావుఉన్నారు.

## విద్యార్థులకు న్యాయం చేయాలి

ప్రజాపక్షం/ నర్సంపేట : విద్యారంగ సమస్యలు పరిష్కరించి వెంటనే విద్యార్థులకు న్యాయం చేయాలని ఏబీవీపీ నర్సంపేట పట్టణ కార్యదర్శి రాకం రాకేష్ అన్నారు. నర్సంపేటపట్టణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. అలాగే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి ఎవరో రేవంత్‌రెడ్డి చెప్పాలని, ప్రభుత్వం ఏర్పడి 9నెలలు కావస్తున్న ఇప్పటి వరకు రాష్ట్రంలో మద్యం శాఖకు మంత్రి ఉన్నారు...కాని విద్యాశాఖకు మంత్రే లేరన్నారు. రాష్ట్రంలో 7వేల కోట్ల స్కాలర్ షిప్స్, ఫీజు రియాంబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయని, విద్యార్థుల అకౌంట్‌లో ఒక్క రూపాయి వేసిన పాపనపోలేదన్నారు. తక్షణమే విద్యాశాఖకు మంత్రిని నియమించి ఫీజు రియాంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కార్యకర్తలు ఉదయ్, అరుణ్, వెంకటేష్, సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/పాలకుర్తి: టీపీటీఎఫ్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ తెలిపారు. బుధవారం ఆ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షునిగా డి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా పి వెంకట నర్సయ్య, ఉపాధ్యక్షునిగా దయాకర్‌రెడ్డి, కార్యదర్శులుగా షాహ సుల్తానా, శ్రీనివాస్, బుచ్చయ్య, జిల్లా కౌన్సిలర్‌గా అశోక్, శేషగిరిరావులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## కూలిన ఇళ్లు పరిశీలన

ప్రజాపక్షం/తరిగొప్పుల: గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా ఎన్ని ఇండ్లు భారీ వర్షాలకు కూలిపోయినవి, పాక్షికంగా దెబ్బతిన్నా వాటిని రెవెన్యూ అధికారులను సంప్రదించాలని తహశిల్దార్ నాగేశ్వర చారి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు తమ దృష్టికి 5 ఇండ్లు కూలిపోయాయన్నారు. మండలంలోని గ్రామాల వారీగా పోతారంలో ఒకటి, నర్సాపూర్‌లో ఒకటి, సోలిపూర్‌లో ఒకటి, మండల కేంద్రంలో రెండు ఇండ్లు కూలిపోయినట్లు తమ దృష్టికి వచ్చాయని అట్టి వాటిని పరిశీలించామన్నారు. ఇంకా ఎవరైనా ఇల్లు కూలిపోయినట్లు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎవరు కూడా పాత ఇండ్లలో ఉండవద్దని సూచించారు.

## నేడు టీచర్స్‌డే వేడుకలు

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా నేడు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించబడునని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఎంపిక కాబడిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు సకాలంలో హాజరై సన్మానాన్ని స్వీకరించి కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 11 మండలాల్లో ఎంపిక చేయబడిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయునిలు అధిక సంఖ్యలో పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని డిఇఓ పిలుపునిచ్చారు.

## సంక్షేమహాస్టల్లో సమస్యలపై సమీక్ష

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : అన్ని ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో, హాస్టళ్లలో మౌళిక సదుపాయాల కల్పనలపై అధికారులతో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలంగాణ విద్య మరియు సంక్షేమ మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీజీఈడబ్ల్యూఐడీసీ) మరియు పంచాయతీ రాజ్ (పీఆర్)ఇంజినీర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షలో పలు అంశాలపై సుదీర్ఘంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చర్చించారు. అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న పాఠశాలల అదనపు తరగతి గదులు, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని ఎమ్మెల్యే సూచించారు. కొన్ని పాఠశాలల్లో రోడ్లు, త్రాగు నీరు, డ్రైనేజీ, కాంపౌండ్ వాల్, విద్యుత్ సరఫరా లో సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి అధికారులు తీసుకువచ్చారు.ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా ప్రతిపాదనలుతీసుకురావాలని సూచించారు.